విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన **తేది.19.08.2019.**

అనారోగ్యం కారణంగా మృతి చెందిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి 2011 బ్యాచ్ సిబ్బంది విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం

మచిలీపట్నంకు చెందిన ఎస్.రమేష్ బాబు, (పి.సి-2349), విజయవాడ నగరంలో 2011 బ్యాచ్ కానిస్టేబుల్‌గా నున్న పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్విహిస్తూ అనారోగ్యం కారణంగా ది. 10. 06. 2019న మృతి చెందడం జరిగింది.

మృతి చెందిన కానిస్టేబుల్ ఎస్.రమేష్ బాబు, (పి.సి-2349)కు ముగ్గురు కుమారులు సంతానం కాగా, అతని 2011 బ్యాచ్ కానిస్టేబుల్స్ అందరు కలసి రెండు లక్షల నగదు కల్గిన చెక్‌ను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారి చేతుల మీదుగా అతని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో లా అండ్ ఆర్డర్-2 డిసిపి శ్రీ హర్షవర్ధన రాజు, అడ్మిన్ డిసిపి శ్రీ కోటేశ్వరరావు, విజయవాడ పోలీస్ అసోషియేషన్ ప్రెసిడెంట్ శ్రీ యమ్.సోమయ్య మరియు 2011 బ్యాచ్ కానిస్టేబుల్స్ మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

-- ×× --